The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూర్పుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥ చందా రూ ౬-౦-౦ అర్ధ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	**GOLKONDA PATRIKA** HYDERABAD, Dn.) THURSDAY 20-12-1934	ప్రాత పత్రికకు వెల ప్రత్యేకము

1034 96

సంపుటము ౯ } శా. శ. ౧౮౫౬ శ్రీ భావనామసం॥ మార్గశిర శు॥ ౧౪ గురువారము ౧౬-౩-౪౪ ఫ. { సంచిక ౬౧

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హెడ్ ఆఫీసు:—బొంబాయి

బ్రాంచీలు:—అహమ్మదాబాదు, అమృతసరు, ఆగ్రా, ఔరంగాబాదు, కలకత్తా, కాన్పూరు, ఢిల్లీ, గోరఖ్పూరు; హాపూరు, హైదరాబాదు-దక్కన్, హైదరాబాదు-సింధు, జాల్నా, జలగాఁవ్; కరాచి, లాహోరు, లాటూరు; లక్నో లయల్పూరు; రంగూను, రాయచూరు; శైలు, శంభర్ పేటు, సికింద్రాబాదు, సూరతు, వరంగల్లు

ఇంతేగాక యింకను ౩౦ పేఆఫీసులు ఉన్నవి

౩౧—౧౨—౧౯౩౩ వ తేది వాడు లెక్కలలోనుండిన

అప్పులు		ఆస్తి	
వాటాలు, తీసుకోనబడిన మూలధనము...	రూ ౩,౩౬,౦౦,౦౦౦	నగదు, ఏక్రెట్లు ప్రభుత్వముపై డిమాండు డ్రాఫ్టులు, ఇతరములైన ఆధరైజ్డు సెక్యూరిటీలు.	రూ. ౩,౯౫,౫౫,౦౦౦
చెల్లింపబడిన మూలధనపువాటాలు...	రూ ౧,౬౮,౦౦,౦౦౦	ప్రభుత్వపు మరియు యితర సెక్యూరిటీలపై అప్పు	రూ ౩,౫౮,౨౪,౧౦౦
రిజర్వు మరియు కంటింజెన్సీలు	రూ ౮౦,౦౦,౦౦౦	డిస్కౌంటు చేయబడిన బిల్లులు ...	రూ. ౪౪,౩౫,౦౦౦
డిపాజిట్లు, బ్యాంకులకును, చెల్లింప దగిన బిల్లులకును, యింకను యితరము లకును సంబంధించిన అప్పు	రూ ౨౫,౦౫,౯౦,౦౦౦	భూములు, బిల్డింగులు	౧,౧౫,౦౭,౦౦౦
బ్రాంచిలెక్కల సర్దుబాటులతో వివిధములు	రూ ౩,౦౦,౦౩,౦౦౦	బ్రాంచిలెక్కల సర్దుబాట్లతో సహా వివిధములు	రూ ౨,౩౩,౧౩,౦౦౦
		దగ్గరను, బ్యాంకులలోను, యుద్ధపు అప్పుల బాండు రూపమునను, గవర్నమెంటు పేపరు రూపమునను, ట్రెజరీబిల్లుల రూపమునను, వాటాల రూపమునను, డిబెంచర్ల రూపమునను, ఇతరరూపమున నున్న నగదు	రూ. ౧౯,౬౯,౫౫,౦౦౦
	రూ ౩౦,౪౩,౯౮,౦౦౦		రూ. ౩౦,౪౩,౯౮,౦౦౦.

అన్నివిధములైన మారకము, బ్యాంకింగువ్యాపారము జరుపబడును.

ఇ. థామస్,
ఏజంటు.
హైదరాబాదు—దక్కన్ బ్రాంచి.

గ్రామఫోను మెషీనుల వ్యాపారులకును

వాటినుపయోగించు వారికిని

అపూర్వ తరుణము

రూ ౧౩-౮-౦ మొదలుకొని రూ ౫౦-౦-౦ లవరకు నీకుదొరకును.

జర్మనీలో చేయబడినవి. డబుల్ స్ప్రింగు మెకనిజంతో చేయబడినవి, హార్న నమూనా, సులువుగా ఒకచోటినుండి మరియొకచోటికి గొనిపోవ సాధ్యమైనవి. టేబిల్, క్యాబినెట్టు నమూనాలు ఇంకను అనేకములు లభించును.

మా ఉచితమైన క్యేటలాగుకొఱకును రేట్లకొఱకును, యితరవివరములకొఱకును వ్రాయుడు:

సాగాలాల్ అండుకో
నవల్కారు బిల్డింగు
లోహారుచాల్
బొంబాయి ౨

అపూర్వతరుణము ! ఆనందదాయకము !

ఆంధ్రభాషను ఆంధ్రులు పోషింపక మరెవ్వరు పోషింతురు ! !!

లఘు, టీకా, టిప్పణీ సహిత

శ్రీమదాంధ్ర మహాభారతము

ఒక్కొక్క సంపుటము పదుకొండు అణాలు మాత్రమే.

౧౮ పర్వములు ౧౮ సంపుటములుగా వచ్చును. శాంతిపర్వమునుండి నాలుగు సంపుటములు తయారులోనున్నవి. మాసమునకు రెండు, వేల చందాదారులను నప్తై చేయబడుచున్నవి. నైజాము రాష్ట్రములో ప్రతిపట్టణమందును మంచి కమీషన్నుపై పనిచేయు ఏజంట్లు కావలెను.

వివరములకు:—

మేనేజింగ్ డైరక్టరు.
ఆంధ్రగ్రంథమండలి లిమిటెడ్.
మారీసుపేట, తెనాలి.



1918 సం॥రంలో స్థాపితము

వి. యస్. శాస్త్రి అండ్ సన్సు

సైంటిఫిక్ ఆప్టిషియన్సు
సాండర్సురోడ్డు సికింద్రాబాదు. దక్కన్

16 సంవత్సరములనుంచి నేత్రపరీక్షచేయుటలోను, లెక్కప్రకారం అద్దములుతయారుచేసి సరి అయిన ఫ్రేములో బిగించి న్యాయమయిన ధరలకు గ్యారంటీగా సప్లయిచేయుటలోను అనేక యోగ్యతాపత్రములు పొందినది మావలన నేత్రములు పరీక్షచేయించుకొని తగిన అద్దములు పొంది సుఖింపుడు.

V. S. SASTRY & SONS
Scientific Opticians
Hill Street
Secunderabad—Dn

తృతీయాంధ్రమహాసభకు సందేశములు

ఈక్రిందిసందేశములు, మహాసభకుఆహ్వానింపడి అన్యకార్యభారముచే మహాసభకు రాజాలని మహాశయులనుండి వచ్చినవి

భాగ్యరెడ్డిగారినుండి

భారతలక్ష్మి సుపుత్ర హైందవాగ్రజ మహోదయులారా!

మీరత్యంత దయావంతులని జగత్ప్రసిద్ధము. విషము వోయు సర్పములకు పాలుపోసెదరు చీమలెక్కడున్నవో యని వెతకి వెతకి చక్కరపిండి వేసెదరు. ఏదవిరి కుప్పలకు మొక్కెదరు. పిల్లులను గారాబముతో పెంచి ముద్దుకొనియెదరు. అపవిత్రకరమగు పందులను ఇండ్లలో రానిచ్చెదరు. చూచిన రాళ్లరప్పలనెల్ల భక్తితో పూజించెదరు. గాని సమస్త సర్వావయవములు గలిగి ఆత్మజ్యోతితో వెలుంగు మానవుని, అస్పృశ్యుడని, చూచినంతమాత్రమున ఘోర ఉపద్రవము కలిగినట్లు కప్పగంతులువేయుచు దూరముగ తొలగిపొమ్మని కేకలిడుదురు. హిందువులు పెట్టుబాధలు కోర్వలేకనే యిది వరకు అనేకలక్షల అస్పృశ్యులనబడువారు హిందూమతము వీడిఅన్యమతములలో చేరుకొని కడకు మీచేతనే గౌరవింపబడుచు సమానముగ అందరితోపాటు మాతులో చెరువులలో నీళ్లుతోడుకొనుచు, పాఠశాలలలో విద్యనభ్యసించి పెద్ద పెద్దోద్యోగములు బడసి; వకీళ్లుగను, డాక్టర్లుగను, ఇంజనియర్లుగను, ఉపాధ్యాయులుగను; కంట్రాక్టర్లుగను, వర్తకవ్యాపారాదులుచేయుచు గౌరవజీవనము గడుపుకొనుచున్నారు.

అప్పుడు అస్పృశ్యత పోయినదంటుట సోచనీయము కాదా? ఏమీ! హిందూసంఘములో జన్మించి హిందువుగా నుండి అట్టిగౌరవము సంపాదించుటకు వీలులేదా? మేము హిందువులము కామా?

పూర్వము బ్రాహ్మణి వ్యభిచారమువలన జనించినచండాలురుఅస్పృశ్యులని మీరందురేని, ఈకాలమున హిందువులలోవ్యభిచారమువలన జన్మించిన వారెందరులేరు! వారందరు అస్పృశ్యులుగా ఎంచబడుచున్నారా? సర్వజాతులవారితో సంపర్కము పెట్టుకొను వారలనవ్వించి పవిత్రకళ్యాణ మండపములో గౌరవస్థానమిచ్చి కట్నములు కానుకలర్పించుట లేదా? ఏమీ! అట్టివారికన్న మేము కొరగానివారమా? వ్యభిచారదోష భ్రూణహత్యలు చేయు పాతకులకన్న మేము హీనులమా?

అమేధ్యముతిన్న యావుపవిత్రము, మన హస్తముకద శుద్ధిచేయునది? అన్నా, అపవిత్రులుగా ఎంచబడుచున్న మమ్ము అను. పవిత్రులుగానున్న మీరలుమమ్ము పవిత్రవంతులనుగా చేయుట మీకర్తవ్యము కాదా?

పూర్వకాలపు ఋషులు; మునులు, సాధువులు, అళ్వారులు, వీరులు, పతివ్రతలు, కవులు, భక్తులు మొదలగు మహానుభావులు మాజాతిలో జన్మించి హిందూసంఘములో అగ్రస్థానము వహించి పూజింపబడలేదా? ఒకప్పుడు హిందువులను పాలించిన రాజాధికారులము కామా? రామరావణ యుద్ధములో వానరసైనికులవారికే సహాయమునకై విజయము చేకూర్చినవని కథనములవలన తోచుచు, యెలుగుబంటులెక్కడ? కోతులనబడువారు మాలమాదిగయోధులుకారా? అవి కోతులెవ్వరో తెలుగలిగిన జంతువులని కాదు. తేనెపండ్లు కందమూలములు భక్షించి స్వేచ్ఛగా వనములలో విహరించు పోరుశక్తిగలిగిన ఆయా ఆదిజనులని అర్థము.

ప్రయాగ నాశౌన మందిరములోనున్న దేవగణము నందు ఆంజనేయ, జాంబవంతమూర్తులుచేర్చి పూజింపబడు చున్నారు. జాంబవంతుడు బ్రహ్మదేవతారమని, శ్రీరాముడు విష్ణ్వవతారమని, హనుమంతుడు మహేశ్వరావతారమని రామాయణము చాటుచున్నది కదా. అందుకొరకే శ్రీరామచంద్రులవారు లంకావిజయానంతరము, తమవిజయధ్వజము జాతీయపతాకముపై హనుమంతునిరూపము చిత్రించి ఆచంద్రార్కము హిందూ ఆదిహిందువుల విశ్వాసమును ప్రకటించిరి. శబరియెంగిలి పండ్లుతినియు, శ్రీకృష్ణుడు జాంబవతి (మాదిగకన్యను) పెండ్లాడియు, వసిష్ఠుడు అరుంధతి (మాదిగకన్యను) పాణిగ్రహణ మొనర్చియు, బసవేశ్వరుడు, బ్రాహ్మణకన్యను మహాభక్త హరళయ్యకొడుకునకిచ్చి వివాహమొనర్చియు, ఆదిశంకరాచార్యులు మాలవానిచే జ్ఞానోపదేశమొందియు నడివీధిలో సాష్టాంగనమస్కారమిడియు, రామానుజులవారు మాలవానిభుజముపై చేయివేసి తీర్థస్నానమునకేగి పూజగావించి సర్వజాతి సంఘటనము నకు మార్గదర్శకులు కాలేదా? ఇంతలో మరచిపోతిరా? ఇతిహాసము లెరుంగరా? మమ్ముయెల్లకాలము బానిసలనుగానుంచి మీరలు దొరలుగానుండలేరు! మీరును పరతంత్రులై బానిస లైనారుకదా. ఇంకను ఎన్నినాళ్లు మమ్ము అణచి పెట్టెదరు? స్వాతంత్ర్యభానుడుదయించినా ఇంకను మీమనస్సున అజ్ఞానపు భావములు నశించకున్నవి. మీ వద్దనుండి మమ్ములభించిన సంఘబహిష్కార బాధలను బట్టి మేము సహించి సాగిపోవుచున్నాము.

మాజాతిసంఖ్య ఏడుకోట్లున్నది! అదికాక మాలోని జ్ఞానభిక్షువుల ద్వారాలో గజ్జల్లో మనస్థానమును పొందగలమని విశ్వాసము ధైర్యము గలదు. ఆంధ్రదేశ స్వాతంత్ర్యసమరపోరాట యుద్ధములలో తమప్రాణములు సమర్పించిన జగదేకవీరులు, బొబ్బిలిమహారాజేసరుడగు కాటారిజంగన్న యోధుడు వల్లాటి పద్మనాభుడగు కన్నమనేడు, హైదరాబాదు రణరంగధీరుడగు జంబన్న యోధుడు వీరుమాగర్భమున జనించిజాతిగౌరవము నిల్పిన వీరరత్నములు ఇప్పటికాలమున పతివ్రతలుగాను జోగిన్నీగామ మహాభక్తాణి లక్ష్మిదేవమ్మ దిగాంబరి. తిమ్మాపురము మహాత్ములచ్చయ్య స్వాములవారలుగలరు. విరంతర మాఆగ్రజమహోదయులు రాజులు, రాణులు. సాహుకార్లు దొరలు వాయవీరవరేల అన్నిజాతులవారిచే పూజింపబడు చున్నారు.

బ్రిటిష్ ఇండియాలో భారతశాసనసభలో, రాష్ట్రీయశాసనసభలలో, మునిసిపల్, సెనెట్ మొదలగు ప్రభుత్వసభల లో ఆదిజన ప్రతినిధులను చేర్చుకొనుచున్నారు. ఇటీవల మహాఘనతవహించిన మదరాసు ప్రభుత్వమువారు బజారు మునిసిపల్ కమిటీలో ఆదిమాంధ్రహరిజనుడగు శ్రీయుత అరిగెరామస్వామి గారిని ఆదిజనుల ప్రతినిధిగ నియోజితునిగా చేసినారు.

ముంగాను, బొంబాయిపత్రిక్ కమిటీలోకూడా ఆది జనుల ప్రతినిధుల నెన్నుకొనుచున్నారు. సంస్కరణ ప్రవాహము ఆదిజనులవైపున బహుతీవ్రముగా పారుచున్నది; యెందరికి తెలియదు. త్వరలోనే భారతదేశమంతట ఉప్పొంగిపారునట్టి ప్రవాహమున కనుపూలనుగా పడుకొనుటయే మువ్వాచు కనుతెరవ్వ కర్తవ్యము.

పేదమాలతో కలిసి సహపంక్తి భోజనము కాదు! „అస్పృశ్యత” యను పైశాచిక అలవాటును విడనాడి ఇతర జాతులవారికి గౌరవించునట్లు మమ్ము ఆదరించవలెనని ప్రార్థన. ఇదివరకు హోటలులలో, రెస్టారెంటు, రైల్వేలలో, లాడ్జిలలో, సోడాబిస్కీటు, దక్కను ఫ్యాక్టరీలలో, హాస్పిటల్లలో పనులుచేయుచునే యున్నారము. హిందువులు మాచే తినిహార పానీయములు కనుగొని అనుభవింపుచునే యున్నారు. కొందరు మమ్ము మీయిండ్లలో గృహపరిచారకులుగా కుదుర్చు కొనకొనుచున్నారు.

హిందూమహాజను లిదివరకు ఆదిహిందువులను, అస్పృశ్యులనుగా నిర్ణయించి, ఊరిబయటకుంచివేసి, వేయించరానిపనుల నెల్లచేయించుకొనుచు, ఉండుటకుస్థలము, తినుటకుఅన్నము, కట్టుటకుబట్టలేక అనేకవేల సంవత్సరములనుండి మలమలమాడుచు అన్నమోరామచంద్రా యని మీకోసపడిపోవుచు ఘోరకష్టములు శాంతముతో అనుభవించుచున్నారము. బొందిలో ప్రాణమున్నంతవరకు హిందువులమేనమో పరమాదర్శముగా నిడుకొని. మీచరణములందే మా అమూల్య జీవనము బలిగా అర్పించ కోరుచున్నారము.

అస్పృశ్యతా దోషపాపనివారణము కొరకు హిందూ మహాజనులు ప్రాయశ్చిత్త మొనరించు కొనవలసియున్నది. సర్వజాతుల సంఘటనము దీనజనోద్ధరణముకొరకు పాటుపడుటకు భగవంతుడు హిందూమహాజనుల హృదయములు పరివర్తన మొనరించి మమ్ముద్ధరించుదురుగాకయని భక్తితో ప్రార్థించుచున్నారము

వ్యవసాయ శాఖాధ్యక్షులగు

మౌల్వీ నిజాముద్దీన్ హైదరుగారినుండి

తృతీయ ఆంధ్రమహాసభకు నన్ను ఆహ్వానించినందుకు నేనెంతయో కృతజ్ఞుడను. అనివార్యమైన ఇతర కార్యములవల్ల సభకు రాజాలనని తెలుపుటకు చింతించుచున్నాను. ఈమహాసభ జయప్రదముగా జరుగుగాకయనియు తెలంగాణా ప్రాంతములోని ప్రజల సర్వతోముఖాభివృద్ధి సత్వరముగ నగుగాక యనియు భగవంతుని ప్రార్థించుచున్నాను.

ఈసందర్భమున తెలంగాణా ప్రజలకు నేను మూడు మాటలుమాత్రము చెప్పదలచినాను. మొదటిదేమనగా పరమేశ్వరుడు సర్వశక్తి సంపన్నుడన్న విశ్వాసము దృష్టిపథమునందుంచుకొనవలెను అతడు చేయజాలనిదేదియులేదు అతడు సృష్టించజాలనిదనునదిలేదు. ప్రస్తుత పరిస్థితులలో మాకు అభివృద్ధికి అవకాశములేదని తలంచుటకెట్టి కారణము నులేదు. అభివృద్ధికి అంతములేదు? హద్దు పరిమితి యులేదు. కనుక ఇట్టి దృఢవిశ్వాసముతో అభివృద్ధికై నిరంతరము కృషి సలుపవలెను.

రెండవవిషయమేమనగా ప్రపంచమందు జీవకోటిలో మానవునికి ఈశ్వరునిచే ప్రసాదింపబడిన గౌరవము అధికారము, మరేదానికిని లేదు. కనుక మనుష్యుని యొక్క ధైర్యము, ప్రయత్నముకలవనే జరుగవలసినదంతయు జరుగవలెను. మనుష్యునుదప్ప ఇతరజీవరాసులేమియు ఈప్రపంచము నందు చేయజాలవు. గాన ప్రస్తుత పరిస్థితులందు మంచిమార్పు, అభివృద్ధి మానవునియొక్క కృషి ప్రయత్నముపైననే ఆధారపడియున్నవి

మూడవదిగ ముఖ్యమేమనగా తెలంగాణా ప్రజలయొక్క ప్రధానవృత్తి వ్యవసాయముకనుక వ్యవసాయము యొక్క అభివృద్ధిపైననే ప్రజలక్షేమము, సంపద ఆధారపడియున్నది. కాలమునుబట్టి కృత్రిమమైనను పలుమార్పులు అవసరమగును బట్టి మార్పుచేయబడినవో జయము సిద్ధించును. ఏరంబ పకాలమున సేద్యముచేయబడునో పండజాలును. ఇట్టి సేద్య విధానమును కాలమునుసరించి అవసరములనుబట్టియు అమలు జరుపనిచో జయప్రదము గాంచజాలము

పింగిలి వెంకటరామారెడ్డిగారు

„కారణాంతరమున బొంబాయికి వెళ్ళుచున్నాను కావున సమావేశదినములలో పాల్గొనజాలనందుకు చింతిల్లుచున్నాను.

భగవంతుడు ఆంధ్రమహాసభాసమావేశమును జయప్రదముగా జరుపగలడని నావిశ్వాసము”

శివరాంభొట్లరామకృష్ణారావుగారు

„సభాసమావేశదినములలో మొహరమిం సా॥ గారి తొంబడి పర్యటనములోనుండవలసి వచ్చుచున్నది. కనుక ఈ మహాసభయందు పాల్గొనజాలమికి మిక్కిలిచింతిల్లుచు క్షమింపవేడుచున్నాను. మహాసభాకార్యక్రమము నిర్విఘ్నముగా నెరవేరుగాకయని పరమేశ్వరుని ప్రార్థించుచు నింతటితో విరమించుచున్నాను.”

యం. జి. నాయుడుగారు

(గోల్డన్ త్రెషోల్డు)

ఖమ్మం మెట్టులో జరుగుచున్న తృతీయాంధ్రమహాసభకు నేనురాజాలనందుకు చింతిల్లుచున్నాను.

మీరును మహాసభాసమావేశకులగు ఇతరసోదరులకును సంపూర్ణవిజయము నుకోరుచున్నాను. మీరుమహాసభలో చాల తీర్మానములుచేసెదరని నేనెరుగుదును. వానిలో ముఖ్యమగు కొన్నిటికైనను సరిగా అమలుజరుపుప్రయత్నముల చేయగోరుచున్నాను. అప్పుడుగాని ఆంధ్రమహాసభాసమావేశము సార్థకము కాజాలదు. అప్పుడుగానినిజాం రాష్ట్రములోని ఆంధ్రజాతియంతయు తమబాధ్యతనుగురించియు, రాష్ట్రమువిషయము తమ కర్తవ్యములనుగురించియు ప్రబోధము గలుగజాలదు. ఈ క్రిందివివిధసమస్యలు చాలముఖ్యములైనవని మీకుదృఢముగా సూచించుచున్నాను

[౧] అస్పృశ్యతానివారణము.

[౨] గ్రామపునర్నిర్మాణము. ఇది ప్రత్యేకముగా గృహ పరిశ్రమలగూర్చినదియు గ్రామములో వైద్యసహాయమును గూర్చినదియుగానుండవలెను.

దయచేసి నాయభివందనములను మహాసభాధ్యక్షునకును ప్రతినిధులకును అందజేయుడు.

ఆర్. యస్. నాయక్ గారు

(హైదరాబాదు-దక్కన్)

కొన్ని తొందరపనులుండినందున నేను మహాసభకు రాజాలకపోయితినని చింతిల్లుచున్నాను. మహాసభా సమావేశపరచుటకు అనుజ్ఞసంపాదించుటలో మీకుకలిగిన గొప్ప శ్రమ నేనెరుగుదును. కనుక మీరుపొందిన విజయమునకు మిమ్ము మనఃపూర్వకముగా అభినందించుచున్నాను. అనేక నిర్బంధములకు లోబడియైనసరే. ఈమహాసభను మిమ్ము జరుపుకొననిచ్చినందుకు మనము ప్రభుత్వమువారికి కృతజ్ఞులమై యుండవలెను.

ఈమహాసభయందు ప్రకటింపబడిన, అభినివేశోత్సాహములును, చేయబడిన ఘనకార్యములును మన ప్రభుత్వమునకు అవ్యాజభక్తిగలవారి సహాయముతో గొప్పయభివృద్ధి సత్వరముగా మనదేశములో కలుగగలుగుట సాధ్యమేయని చూపగలవు. ప్రభువువారు వెంటనే వాక్స్వాతంత్ర్యమువైనను, విద్యాస్వాతంత్ర్యముపయినను ఇప్పుడున్న నిర్బంధములను తొలగించగలరు. రాబోవుసంవత్సరమున మనము పూజార్హులగు మన ప్రభువుగారి రజతోత్సవమును జరుపనున్నాముకనుక ప్రొఫెసరు దమికవారికగు వాక్స్వాతంత్ర్యమును మనలసుగల (?) వారు మనకు ప్రసాదించుటకును, నిర్బంధ ప్రారంభవిద్య ప్రవేశపెట్టుటకును, మంగళప్రదమగు నాసందర్భమునకంటె యుక్తమయినది వేరొకటి యుండజాలదు. మహాఘనతవహించిన ప్రభువుగారి రాజభక్తిగల ప్రియపౌరులమగు మనకు యింతకంటె గొప్పవరప్రదానము వేరొకటియుండజాలదు. మహాసభకు సంపూర్ణవిజయమును కోరుచు తనవాదములు ప్రభుత్వవిరుద్ధములగు నిర్బంధములేవియులేకుండ పూర్ణముగ విశ్వాసమును సమ్యక్ సహకారముతో చూపిన వాతావరణమున సమావేశమగుగాకయని ప్రార్థించుచున్నాను.

నవాబ్ రహమతుయార్జంగు బహద్దర్ గారు

(కోత్వాలిబల్దా, హైదరాబాదు-దక్కన్)

„కార్యభారమువలన నేను మహాసభకు రాజాలనందుకు చింతిల్లుచున్నాను. నేనుమహాసభకు సంపూర్ణవిజయము గలుగుగాకయని కోరుచున్నాను.”

రాజాబహాదర్ వెంకట్రామారెడ్డి ఓ. బి. ఇ. గారు

(పబ్లికుసు స్పెషల్ ఆఫీసర్ హైదరాబాదు-దక్కన్)

„మూడవ ఆంధ్రమహాసభ [illegible] ఆహ్వానము నాకిచ్చినందుకు [illegible] నా కృతజ్ఞతలు [illegible]

తమయీమహాసభ [illegible] ప్రభుత్వమువారి అంగీకారముకొరకివదికను ప్రభుత్వ హితాభిలాషిగా పూర్ణముగా పాలింతురనియు, రాజభక్తితోను, రాజ

తెలంగాణములోను నీ మహాసభ జరిగియుననియు నేను తలంచుచున్నాను.

సాంఘికములగు కష్టములను దురాచారములను తొలగించి సంస్కరించుటలో తమరందరు అభిప్రాయభేదము లేకుండ జయము గాంతురని నమ్ముచున్నాను. రైతుల వ్యవసాయాభివృద్ధికొరకు వారి ఆర్థికకష్టముల నివారించుటకును స్థాపించబడియున్న సహకారసంఘముల చక్కగా నడుపు విషయమునను, ఆరోగ్యము, పశువుల మంచిజాతికొరకు ఏర్పాటులు ఇతర అభివృద్ధిమార్గములనుగూర్చియు వ్యవసాయజీవనముకలవారికి దృఢముగా బోధించువిషయమున ఎక్కువశ్రద్ధ వహించవలెను. వృథావ్యయము, కుత్సితవినోదములున్నగు వానిలోపడి యున్నవారిని ప్రత్యేకముగా ప్రబోధించవలయును.

తుదికొకమాట చెప్పకతప్పదు. ప్రభుత్వమువారియాజ్ఞలను దృష్టిలోనుంచి, యావన్మందివారి ఆత్యుత్సాహమును దుర్వినియోగపరచక మహత్కార్యమును స్వాధీనమందుంచుకొని యీమహాసభను, రాజభక్తియుతముగాను, శాంతియుతముగాను, అందు పాల్గొనువారిని ప్రభుభక్తిపరాయణులుగాను విజయము అగునట్లు చేయుటలో మీరు జయమునొందెదరు గాక!

ఈమహాసభ తన యుత్తమమనోరథములలో విజయము గాంచుగాక!"

పాండురంగరావుజోషిగారు

"ఖమ్మముమెట్టులో జరుగుచున్న ఆంధ్రమహాసభకు నన్ను ఆహ్వానించినందుకు వందనములు. వృత్తిసంబంధమైన పని తొందరవలనను తెలుగుభాష బొత్తిగా రానివాడను అగుటవలనను నేను రాజాలకపోయితిని. నన్ను క్షమింప ప్రార్థించుచున్నాను. తమమహాసభయుద్దేశముతో నాకు సంపూర్ణ సానుభూతికలదు. అదిసంపూర్ణవిజయము గాంచుగాక యని ప్రార్థించుచున్నాను.

మీమహాసభ యీరాజ్యమున గట్టిపనిచేయుచున్నది. ప్రతిసంవత్సరము జరుగుచున్న ప్రజావిశ్వాసమును వికాసపరచునని నాకోరిక.

[౧] చదువురానితనమును నశింపజేయుట. [౨] జనసామాన్యమునకు మాతృభాషలో విద్య. [౩] శారీరకవిద్య, [౪] గ్రామపునర్నిర్మాణము. [౫] ఖద్దరువస్తువులు వాడుట, [౬] కోయకష్టము నిలనియోగ్యత [౭] మద్యపాన నిరసనము. [౮] స్త్రీభాతృత్వము [౯] మతసహిష్ణుత — వీని నిలపోలెదరు గాక!"

దివాన్ బహాదర్

అరవముదు అయ్యంగారు

"నేను సభకు రాజాలనందుకు చింతిల్లుచున్నాను. మీ సభావిశ్వములక్రింద కొన్నిరకముల సత్కార్యముల జరుగబడుచుండుట సంతోషావహము. కొన్నిరకముల సంపూర్ణజయము గాంచుగాక!"

ఏ. బి. ఎచ్. ఖుర్షీద్‌గారు

"పంటలయుత్పత్తి వ్యవసాయప్రదర్శనములు మొదలగువానిగూర్చి ఉపన్యసించుటకు మీరు నన్ను ఖమ్మములోని తృతీయాంధ్రమహాసభకాహ్వానించినందులకు వందనములు. ఇదినాకుసంతోషావహముగునట్టిది. కాని పనితొందరవలన నేనుయుత్తమావకాశములాభమును పొందజాలకపోయితిని. ఇతరప్రాంతములకు దౌరాపోవలసివచ్చినది. నాసందేశము ఇందుతో పంపనైనది."

వామన్‌నాయక్, శ్రీధరనాయక్,

రామకృష్ణదత్

"ఇతరకార్యములచే పంచే రాజాలకున్నాము. మహాసభకు జయము నాశించుచు, ప్రజలలో ప్రబోధమునకై అది చేయగల్గినదంతయు చేయుగాక యని కోరుచున్నాము."

ఆంధ్రమహాసభావాఙ్మయము

ఉచితము

ఖమ్మము మహిళాసభ సంబంధమైన, ఆహ్వానసంఘాధ్యక్షునియొక్కయు, అధ్యక్షునియొక్కయు, మహిళాసభాధ్యక్షురాలి యొక్కయు ఉపన్యాసములు ముద్రితప్రతులును, కేంద్రసంఘనివేదిక ప్రతులును మాకార్యాలయమున కొన్ని ప్రత్యేకముగా మహాసభకు రాజాలకపోయిన ఆంధ్రసోదర సోదరీమణుల కంపుటకై యుంచబడినవి.

టప్పావ్యయముల కొరకు అణాచీటి టికట్లు పంపినవారలకెల్ల ఉచితముగా పంపబడును. సభకు పోనివారికి ఉత్తమావకాశము అని చెప్పవలసిన పనిలేదు. అందరును లాభముపొందెదరుగాక!

కార్యదర్శులు { సు. ప్రతాపరెడ్డి బి.ఏ. బి.ఎల్ / మా. హనుమంతరావు }

బలవంతపు దుకాణములు

ధర్మాదాయమునుగూర్చిన చర్చ

నిజాంరాష్ట్ర తృతీయాంధ్ర మహాసభ

(గత సంచిక తరువాయి)

[మా ప్రత్యేక విలేఖరి] ఖమ్మం ౧౦-౧-౪౩ తేదీ:—

నిర్బంధ ప్రారంభవిద్య

శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారు యీక్రింది తీర్మానము ప్రతిపాదించిరి:—

"జనసామాన్యమునందు విద్యావ్యాప్తి మిక్కిలితక్కువగా జరుగుటకు నిర్బంధ ప్రారంభవిద్య సత్వరముగా దేశమున ప్రవేశపెట్టుట అనివార్యమను దేశముల యభిప్రాయమును ఈమహాసభవారు మరల బలపరచుచు, యీపద్ధతిత్వరలో ప్రారంభించుటకు మహాదారులగు ప్రభుత్వమువారిని మహాసభవారు ప్రార్థించుచున్నారు."

యీతీర్మానముపై నుపన్యసించుచు శ్రీయుత హనుమంతరావుగారు మైసూరు బరోడా మొదలగు రాష్ట్రములు నిర్బంధప్రారంభవిద్య విషయములో ముందంజవైచుచుండ మనము వెనుకబడియుండుట తగదనియు మనప్రభుత్వమువారు విద్యకై ద్రవ్యమును అధికముగా ఖర్చుపెట్టుచున్నను విద్యావ్యాప్తి తక్కువగుటకు కారణము ఆద్రవ్యము నిర్బంధప్రారంభవిద్యపైగాక కళాశాలవిద్యపై ఖర్చుపెట్టబడుటయేనని యు చెప్పిరి

శ్రీయుత రామచంద్రరావుగారు తీర్మానమును బలపరచుచు ఉర్దూలో నుపన్యసించిరి. వారు విస్మజిల్లాలలో చిన్నచిన్న పట్టణములలోను గ్రామాలలోను వ్యాపించవలసిన అవసరమెంతేని గలదనిరి

శ్రీయుత కాశీనాధరావు వైద్యగారు ఉర్దూలో నుపన్యసించిరి. వారు మనరాష్ట్రమున పూర్వమునుండి అనగా ౧౮౬౧ నుండి విద్యావంతులసంఖ్య నాటికి ౧ నుండి హెచ్చుచు తగ్గియిప్పటికినను ౫ దాటలేకుండుట మనరాష్ట్రములో విద్యయెంత హీనస్థితిలోనున్నదో తెలుపుచున్నదనిరి.

వీరలు ఉర్దూలో మాట్లాడునప్పుడు సభలో నేకులు ఉర్దూభాషతమకు తెలియదనియు, తెలుగులోనే మాట్లాడవలెననియు కేకలువేసిరి అప్పుడు అధ్యక్షుడు ఉపన్యాసకుల ఉర్దూలో మాట్లాడుటకు అనుమతినిచ్చి అయుపన్యాసములను తానే తెనుగుచేసెదనని చెప్పిరి తదనుసారముగా తెనుగుచేసిరి. అధ్యక్షుడు తీర్మానముపై తనయభిప్రాయము నిచ్చుచు బాలికలకుగూడ నిర్బంధప్రారంభవిద్య అవసరమనిరి. అటుపై తీర్మానము సభవారిచే బహుజనాభిప్రాయముచే ఆమోదింపబడెను

జాగీర్లలో విద్య

ఈరోజు ఉదయము నిర్బంధప్రారంభవిద్యనుగూర్చిన తీర్మానముపై చర్చ జరిగినతర్వాత అధ్యక్షపీఠమునుండి యీక్రిందితీర్మానము ప్రతిపాదింపబడెను:—

ఖాల్సా ఇలాకాలోని ప్రజలకుగల విద్యాసౌకర్యము లను జాగీరుల, సంస్థానములు, మొదలగు వానిలోగూడ కలిగించుటకై ప్రభుత్వమువారి దృఢమగు చర్యలను త్వరలో నవలంబించవలయునని యీమహాసభవారు ప్రభుత్వమువారికి మనవిచేయుచున్నారు.

తీర్మానముపై రెండునిమిషము లుపన్యసించుచు అధ్యక్షుడు ప్రస్తుతము జాగీర్లలో ప్రజలవిద్యాస్థితి ఖాల్సాలోకంటె చాలహీనముగనున్నదనియు, జాగీరుయిలాకా గ్రామములలో జాగీరుదారులు తగినన్ని పాఠశాలలను పెట్టియుండలేదనియు, ఈమధ్య నే సర్కారువారు ఖాల్సాలో విద్యకై యెట్టి యేర్పాటులుగలవో జాగీరులలోను అట్టియట్టి యేర్పాటులను చేయవలయునని ఆజ్ఞనొసంగియున్నారనియు, కాని దీనిఅమలుసరిగా జరుగనందువలన యీతీర్మానము దృఢమగుయేర్పాటును చేయగోరుచున్నదనియు చెప్పిరి.

తీర్మానము బహుజనాభిప్రాయముచే ఆమోదింపబడెను.

తెలంగాణా రైతుల అవసరములు

తర్వాత యీక్రిందితీర్మానము అధ్యక్షపీఠమునుండియే ఉపపాదింపబడెను.

(అ) రైతుల ఆర్థికకష్టముల దృష్టిలోనుంచి హ. ఘ. న. ప్రభువుగారు గడచిన మూడుసంవత్సరముల కాలములో తమంతటతామే ఆహారప్రేమతో చేసిన మాఫీజారి తగ్గింపులను, ఇతరసౌకర్యములను, తెలంగాణా రైతులపక్షమున యీమహాసభవారు ప్రభువుగారికిని ప్రభుత్వమువారికిని మనఃపూర్వకమగు కృతజ్ఞతను అర్థికపరిస్థితులనుబట్టి రయితాంగస్థితినే ప్రసరింపజేయుదురని పూర్ణవిశ్వాసమును, ప్రకటించుచున్నారు.

(ఆ) తెలంగాణారైతులకుగల ప్రత్యేకకష్టములను తొలగించుటకుగాను ప్రధానమంత్రిగారు నల్లగొండలో వాగ్దానము చేసినప్రకారము యేర్పాటులు చేయుటకై ప్రభుత్వమువారికి యీమహాసభవారు వినయపూర్వకముగా విజ్ఞాపనము చేసికొనుచున్నారు.

అధ్యక్షుడు దీనిపై రెండుమూడు నిమిషములకాలమే యుపన్యసించిరి. ఇంతవరకు ప్రభుత్వమువారొసగిన మాఫీలకు కృతజ్ఞతతెలుపుభాగము స్పష్టమే. రెండవ (ఆ) భాగములో మనప్రధానామాత్యవర్యులగు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహాదర్ గారు నల్లగొండలో రైతుల వినతిపత్రమునకిచ్చిన ప్రత్యుత్తరము పేర్కొనబడినది

౧. లెంబావులీ భూములపైన తరీఖారాతొలగించవలెననియు, శాలీబావుల విషయములో భూమి పట్టారైతుల పేరకే యుండవలెననియు. పార్కుటిక్రింది భూముల ఇనాంబందిపద్ధతిలో మార్పు చేయవలెననియు —నిత్యాదిగ కోరియుండిరి. మహారాజాబహాదర్ గారు యీకోరికలన్ని ఒక కమిటీలో సాదరముగా విచారింపజేయుదునని వాగ్దానము చేసియుండిరి. దీని సంబంధముగు వారి వివరముగా స్థానిక పత్రికలన్నింటిలో ప్రకటింపబడియుండెను. ప్రస్తుత తీర్మానము ఆవాగ్దానమును నెరవేర్చవలెనని ప్రభుత్వమువారిని కోరుచున్నది.

ఇట్టి ఉపన్యాసము పిమ్మట తీర్మానముపై మహాసభవారి అభిప్రాయము కోరబడెను. మహాసభవారు దీనిని ఏకగ్రీవముగ నామోదించిరి.

మాతృభాషద్వారా స్త్రీలకు ఉన్నతవిద్య

ఇట్టిచిత్తుతీర్మానములలో (౭) వసంఖ్యగలదిమహాసభచే ఆమోదింపబడినపిమ్మట, అధ్యక్షునిసూచనపై శ్రీమతి లక్ష్మీబాయమ్మగారు యీక్రిందితీర్మానమును ప్రతిపాదించిరి.

యీ మెహైదరాబాదునగరమునందలిసుల్తానుబజారులోని బాలికా పాఠశాలలో మెట్రిక్యులేషన్‌విద్యార్థిని పరిస్థితులనుబట్టి స్త్రీలకు ఉన్నతవిద్య వారి మాతృభాషద్వారా తప్ప వేరువిధముగా సాధ్యముకాదని యనుభవముగలదు తేలుచున్నది. కనుక ఆంధ్రబాలికలకు ఆంధ్రభాషమూలమున యున్నతవిద్య యొసగవలయునని మహాసభవారు అభిప్రాయపడుచున్నారు.

అట్టి యాదర్శము ననుసరించి హైదరాబాదు నగరమున విద్యాదానము చేయుచున్న బాలికల యున్నతపాఠశాలకు త్యాగబుద్ధితో ధనసహాయ మొసగుటకు యీ మహాసభవారు కోరికలను చేయుచున్నారు.

ఈతీర్మానముపై శ్రీమతి లక్ష్మీబాయమ్మగారు దీర్ఘకాలము ఉపన్యసించిరి వారు మాంధుస్త్రీలకువిద్యయెట్లు అవసరమో వివరించిరి. సనాతనులకు స్త్రీవిద్యపై నమ్మకము ముఖ్యమగుగృహనిర్వహణశక్తి విద్యచేసాధ్యపడునని. తర్వాత మాతృభాషద్వారావిద్య నేర్పుట విద్యాభివృద్ధియెట్లగునో హైదరాబాదునగరమందలిసుల్తానుబజారుబాలికల పాఠశాలా స్థితి యొక్క ఉదాహరణముతో స్పష్టపరచి . ఈబాలికల పాఠశాల వైద్యులచే పఠింపబడుచున్న మాతృభారతియనుపత్రిక లిఖితపత్రికయొక్క యింతవరకు వెలువడిన మూడుసంచికలలో వ్యాసములను పద్యములను ప్రాచీనవిద్యార్థినుల పేర్లతో ప్రకటింపబడినవి ఆంధ్రబాలికలకు విద్యనేర్పుటచే కలుగు అభివృద్ధికి నిదర్శనముగనిరూపింపబడెను అట్టిబాలికలపాఠశాలలకు యుపుడు మాసమునకు యీ సంవత్సరంలో కలవని యు, ఈ ద్రవ్యమంతయు యిపుడు ప్రజలవలననే వచ్చుచున్నవి రాళ్ళవైనమాత్ర మేధావి యుండుటచే అందరును పుణ్యంబు

...తో యిట్టి విరాళములనిచ్చి ఆంధ్రస్త్రీవిద్యాభివృద్ధికి తోడ్పడవలెనని యు చెప్పి శ్రీమతి గారు తమ యుపన్యాసమును ముగించిరి

తర్వాత శ్రీయాంధ్రమహిళామహాసభాధ్యక్షురాలగు శ్రీమతి నీలాకుమారి గారు తీర్మానమును బలపరచుచు ఉపన్యసించిరి

అధ్యక్షురాలు పై తీర్మానముపై యభిప్రాయము కోరితే తీర్మానము బహుజనాభిప్రాయముచే ఆమోదింపబడెను

యంతట బాలికల పాఠశాలకై విద్యార్థినులు విరాళముల వసూలును ప్రారంభించిరి

బలోతాదారులు

వసూళ్ళు జరుగుచుండగా యధ్యక్షపీఠము నుండి యీ క్రింది తీర్మానము ప్రతిపాదింపబడెను

బలోతాదారుల బాధ్యతను గురించి మ. ఘ. వ. ప్రభుత్వము వారి ఆజ్ఞలు స్పష్టముగానున్నప్పటికిని వానిఅమలు సరిగా జరుగుటలేనందున బలోతాదారులకు కష్టములు కలుగుచున్నవి కనుక యీవిషయమున దయాళువులగు ప్రభుత్వము వారి దృష్టిని వినయపూర్వకముగా నాకర్షించుచు సర్ఫ్‌ఖాసులో నిటీవల జారీచేయబడిన హుకుంప్రకారము దివాని లో గూడ క్రిందిఅధికారులను హెచ్చరించ వేడుచున్నాము

యీతీర్మానములో యుద్దేశించినది బలోతాతీయబడనది గ్రామములలో చాకలి, మొదలగువారి సేవయధికారులకు లభించుటకొరకుమాత్రమే గాని పైపలిచ్చిన యీ యుద్దేశ్యమును వెట్టిచేయుటకు కాదు కాబట్టి గ్రామములకు పోవు యధికారిగాని యెక్కడి చాకలి మొదలగు బలోతాదారులచే పనిచేయించుకొన్నప్పుడు దానికి తగినంతఫలమీయవలసియుండును యని మ. ఘ. వ. ప్రభువుగారి ఫర్మానులో స్పష్టపరచియుండిరి కాని క్రిందియధికారులనేక చోట్లలో యిప్పటికిని ప్రతిఫలమీయకనే వెట్టిగా గొనుచున్నారు కాబట్టి ప్రభుత్వము వారు క్రిందియధికారులకు శ్రీప్రభువుగారి ఫర్మానును జరిపించుటకై కఠినముగా హెచ్చరించవలసియున్నదని ప్రస్తుత తీర్మానము సూచించుచున్నది. ఇట్టి యర్థమే ఇటీవల సర్ఫ్‌ఖాసులో జరిగియుండినట్లు స్థానిక పత్రికయగు గోల్కొండలో ప్రకటింపబడెను యీ పద్ధతి సేఖాల్సాలో కూడ సత్వరముగ నమలు జరుపవలెనని మహాసభవారు ప్రభుత్వమును కోరుచున్నారని తీర్మానమైయున్నది

తీర్మానము బహుజనాభిప్రాయముచే నామోదింపబడెను

యంతట శ్రీయుత బూర్గుల రామకిషన్‌రావుగారు యింతవరకు బాలికల పాఠశాలకై వసూలైన విరాళములను చదివిరి మొత్తము రూ ..., రూ [illegible] —
ఇట్టి పలువురు సభికులిచ్చిరి యీ వసూళ్ళ మొత్తము చాలవుత్సాహజనకముగానుండి ఒకరితో నొకరు పోటీపడి యిచ్చినట్లు కనబడుచుండెను

వర్తకుల కర్తవ్యము

ఇట్లు కొన్ని వసూళ్లు ప్రకటింపబడినపిమ్మట శ్రీయుత గాదుల లోకేశ్వరరావుగారు యీ క్రిందితీర్మానమును ప్రతిపాదించిరి

(అ) మ. ఘ. వ. మన ప్రభుత్వము వారు వర్తకుల యభివృద్ధికై దేశీయాజలను బాగుగ గ్రహించి, వానివలన లాభములను పొందుచు వర్తకాభివృద్ధి [illegible] నిర్ణయముగాను చేసికొనుటకు యీ మహాసభవారు గ్రామములోని వర్తకులను ప్రోత్సహించుచున్నారు.

(ఆ) ధర్మాదాయము క్రింద నిలువయైనట్టియు, ఆగుచుండునట్టియు ధనమును సత్రశాలలవలె ముఖ్యముగా దేశీయుల విద్యాభివృద్ధికై వ్యయపరుపవలయునని యీ మహాసభవారు రాష్ట్రములోని వర్తకసోదరులను ప్రార్థించుచున్నారు.

తీర్మానములో మొదటి భాగమును గూర్చి చెప్పుచు శ్రీయుతులు గ్రామములో వర్తకులు పోరాలపై నప్పు యధికారుల [illegible] ... సరకులను తెప్పించుచున్నారు. కాని వెంటనే పైసలిచ్చు పద్ధతిలేదు, ఇట్టిచిట్టీలను [illegible] వర్తకులవద్ద చూచియుంటినని యు, వాటి బాపతు పైకము చెల్లింపబడుట చాల యరుదైయున్నదనియు ప్రతిపాదించిరి. పిమ్మట వర్తకులు యీవిధముగా యధికారి యొక్క చిట్టీకు విమాత్రముకూడ యుపదేవసరము లేదని యు, [illegible] కాపులైనను సరకులు [illegible] —యీవిధముగ శ్రీయువుగారి ఆజ్ఞ స్పష్టముగానున్నదని చెప్పి [illegible] ప్రజాక్షేమమునకై ప్రయత్నించుచు, వర్తకస్వాతంత్ర్యము, యు [illegible] అంత [illegible]

[illegible]

... లోకేశ్వరరావుగారు తీర్మానములోని (అ) భాగమును గూర్చి ఉపన్యసించిరి. యీరాష్ట్రములో గ్రా...

ములనుండి రైతులు తమ ధాన్యములను పట్టణములకు యమ్మకమునకు తెచ్చిన ధాన్యము తెచ్చిన రైతులనుండి మహసూలుకింత, లేక బండికింత యను కొంతసొమ్ము రైతు సరకుల నేయే వర్తకులు కొందరలో అయా వర్తకులు వసూల్ చేయుదురు యీ మొత్తము అను చెల్లింపవలయునని నిర్బంధము లేదు కాని యట్లు చెల్లించనియెడల రైతునుండి ధాన్యమును వర్తకులు కొన నిరాకరింతురు గనుక రైతు చెల్లించవలసివచ్చుచున్నది తమ నివాసస్థలమగు ఓరుగల్లు వరంగల్ లో యిట్లు వసూలైన ధనము వేలకొలది అట్లు అనేకవర్తకుల వద్ద యున్నట్లు తమకు తెలియునని రామకోటేశ్వరరావుగారు చెప్పిరి ఇట్లు వసూలు చేయుచున్న మొత్తములు వర్తకులు చెప్పుచుండుటకు అదియు ధర్మాదాయమనుట కాని యిది యిప్పుడు ధర్మకార్యములకై సరిగా వినియోగింపబడుట లేదని యు తమకు బాగుగా తెలియును ఈ ధర్మాదాయము వర్తకులు వరంగల్ లో కొంతకాలము క్రిందట బతుకమ్మ [illegible] ముచేసి ధర్మాదాయద్రవ్యమునుండి ఆ యుత్సవమునకై వ్యయము ఒకటి కట్టించి కొద్దికాలము సరిగా నిర్వహింపబడెనని యు, కాని తర్వాత దానిని ఆదరణచేయబడియుండలేదని యు ఇంతకాలము జరుగుచుండు ధర్మాదాయము తమకు తెలియదని యు చెప్పిరి వర్తకులు కష్టించి పనిచేయు రైతులవద్దనుండి తీసికొన్నది యీ ధర్మాదాయము కాబట్టి దానిని యోగ్యమైన దానికుపయోగించుట యుక్తము నియు, మరియేవిధమునైనను గాక పోయినను వర్తకుల విద్యాభివృద్ధికైనను ఖర్చుపెట్టుట తగినదని యు చెప్పి రామకోటేశ్వరరావుగారు తమ యుపన్యాసమును ముగించిరి

శ్రీయుత చిన్నవ వెంకట్రామయ్య మేనేజరు గోల్కొండ పత్రిక గారు తీర్మానమును యుక్తముగా మాటలలో బలపరిచిరి

ఆటుతర్వాత శ్రీయుత వేంకటేశ్వరరావుగారు ఆ తీర్మానముపై ఉపన్యసించుచు నేను మనరాష్ట్రము వర్తకము హీనావస్థలో నున్నదని యు, వర్తకాభివృద్ధి చే రాష్ట్రసంపద వృద్ధియగునుగనుక వర్తకులు వర్తకాభివృద్ధికై యత్నించుట ధర్మమని యు, పల్లెలలో యధార్థముగా గ్రామాల లోతు కొంతవద్ద వర్తకులచే బలాత్కారముగ కూడ కొనముల పెట్టించుటయు, ఆకొనములనుండి సరకులు తెప్పించుకొని పైసలీయకుండుటయు వర్తకులు వర్తకాభివృద్ధిచేసికొనుటకు నిరుత్సాహకరములగు ఆటంకములని యు, కాబట్టియు ప్రభుత్వము వారు యీవిషయమున వర్తకులకు అధికారులవలన బాధకలుగకుండునట్లు స్పష్టములగు ఆజ్ఞలను జారీచేసిరని యు చెప్పి పిమ్మట వారు ధర్మపట్టీర యీ యుద్యోగి పన్నుచు అదిపన్ను వసూలవలెనున్నదని యు, కాబట్టి దానిని అధమపక్షము వర్తకవిద్యకైనను ఖర్చుపెట్టుట న్యాయమని యు చెప్పిరి

తర్వాత వనం నరసింహారావుగారు ఉపన్యసించిరి వీరు ధర్మాదాయమును గూర్చియే చెప్పిరి కొందరు ప్రదేశములలో వారు కష్టపడు రైతులనుండి పన్నువలె వసూలు చేయబడిన ధర్మాదాయము అల్లుండ్ల కోడండ్లు మొదలగు వర్తకుల సొంతవ్యయములకై వినియోగింపబడుట అక్రమమని చెప్పి ముగించిరి

అటుపిమ్మట రయ్యతు పత్రికాధిపతులగు శ్రీయుత నరసింగరావుగారు మాట్లాడుటకు ఉపన్యాసవేదిక నెక్కగా నే అకస్మాత్తుగా యెవరో ఒకరో మూకి వనం నరసింహారావు గారి వచనములపయి ఉద్రేకము జెంది యిమోయోక్షం నేను ఒకనిమిషములో మరియాద్రుగుగ్గు [illegible] ధర్మాదాయము వసూలు చేయుట ఒకగొప్ప దోషముగా మహాసభలో ప్రకటింపబడుచున్నదని కోపముజెంది మొదటివానితో [illegible] ఇదియేమో యని సభికులు గుసగుసలుచేయుచు లేచినిలబడి చూచుచుండగా, కొంతవరకు గందరగోళముయ్యెను శ్రీయుత బూర్గుల రామకిషన్‌రావుగారు నతనిని ఉపన్యాసవేదిక నెక్కి వనం నరసింహారావుగారు చెప్పిన దానిలో తప్పేమిగానిలేదని యు, విషయము తెలియక పలుకుటచే మనకు అవకాశము గల్గినదేమోయని యు వనం నరసింహారావుగారి వాక్యములు వర్తకులయెడ యెట్టి దురభిప్రాయము గాని లేదని యు చెప్పినతర్వాత ఇద్దరు శాంతించెను.

అంతట రయ్యతుపత్రికాధిపతులు ఉత్సాహముతో తమ యుపన్యాసమును చెప్పిరి.

ఆటుతర్వాత అధ్యక్షులు తీర్మానముపయి మహాసభవారి అభిప్రాయము కోరిరి. తీర్మానము బహుజనాభిప్రాయముచే నామోదింపబడెను.

పిమ్మట వందేమాతరము బాలికల సంఘముతో సభలో తిరిగి వసూలుచేసిన పయిపల మొత్తము తెలుపబడెను.

మునిస్పలుదస్యాయస్థానము, రిజిస్ట్రేషను కార్యాలయము

అటుతర్వాత యీ క్రింది తీర్మానము అధ్యక్షపీఠము నుండి ప్రతిపాదింపబడి యేకగ్రీవముగా మహాసభవారిచే నామోదింపబడెను

పల్లెలందు ప్రజలకు ముఖ్యముగా సంబంధించినవైనట్టి మునిస్పలు న్యాయస్థానమువంటియు, రిజిస్ట్రేషను కార్యాలయములు [illegible] ప్రజాభాషలో వ్యవహారములు జరుపుట జనులకు అనుకూలముగానుండగలదని యీ మహాసభవారు సూచించుచున్నారు.

అంతటితో ఈ రోజు కు దయను సమావేశము ముగించబడెను మరల సాయంకాలము సభగూడునట్లు ప్రకటింపబడెను

ఖమ్మం, ౧౦-౩-౧౩౪౪

(సాయంకాలము)

నేడు సాయంకాలము స్త్రీల సభ ముగిసినతర్వాత సూమారు ౭ గంటలకు మరల మహాసభ వారు సమావేశమైరి అధ్యక్షులు పీఠమధిష్టించినపిమ్మట మం. శ్రీ. పగడాల లోకేశ్వరరావు గారు (ఆంధ్రజనకేంద్రసంఘ ప్రచారకుడు) ఉపన్యాసవేదిక నెక్కి "దయాభూదర గోపాల" ను కీర్తనను హిందీ కీర్తనను పాడిరి పిమ్మట బొగంటి భాస్కర లింగాధ్యుల వారు మహాసభను గురించి కొన్ని పద్యములను కర్ణామృతముగ జదువ సభవారు చాలసంతోషించిరి అటుపిమ్మట అల్లూరు రాజేశ్వరరావుగారు గ్రంథాలయోద్యమమును గురించి కావ్యముల గుపద్యములచదివి సభవారిని సానందాబ్ధిలో ముంచిరి

తర్వాత శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారు సెలవు గ్రాములుగవచ్చిన మరికొన్ని సందేశములను వినిపించి యీ సభవిషయమై అందరికిని యెట్టి సానుభూతిగలదో యా సందేశములు తెల్పుటను చాటిరి

గృహ పరిశ్రమలు

అంతట అధ్యక్షులు యీ క్రింది తీర్మానమును ప్రతిపాదించిరి —

గృహపరిశ్రమల పునరుద్ధరించుటకై ప్రభుత్వము వారు చేయుచున్న కృషిని యీసభవారు శ్లాఘించుచు నగరమున మహోదారముగ స్థాపింపబడిన గృహపరిశ్రమాలయమువలన కనుబంధముగ స్త్రీలకొరకు నెలకొల్పుట చాల నుపయోగకరముగా నుండునని యు, యీప్రయత్నములను జిల్లాల మార్గమున గ్రామములవరకు వ్యాపింపజేయుట అవసరమని యు వినయపూర్వకముగా సూచించుచు, మనరాష్ట్రమున సిద్ధపరుపబడిన వస్తువులనే వెలహెచ్చుగానైనను ఇచ్చి కొనిమహాఘనత వహించిన ప్రభువుగారి సందేశము ననుసరించుచు ముఖ్య పరిశ్రమలను ప్రోత్సహించవలయునని దేశీయులను నీ మహాసభ వారు ప్రార్థించుచున్నారు

ప్రభుత్వము వారు చిన్నచిన్న పరిశ్రమలను ప్రోత్సహించు నుద్దేశముతో ప్రచారమునకు తోడ్పడునట్లు గృహపరిశ్రమాలయము నొకటి హైదరాబాదునగరములో స్థాపించియున్నారు ఈ ప్రచారము, పరిగ్రామములలో జరుగుట ముఖ్యము ఏలయనగ సంవత్సరములో ఎక్కువకాలము ఎటువంటిపని గానిలేక నష్టపడువది గ్రామజనులు కాబట్టి గ్రామములలో గృహపరిశ్రమలను గూర్చి మంచి ప్రయత్నము జరిగినచో అపనిలేని వారందరికి పనిలభించును: కాబట్టి హైదరాబాదులోనే కాక జిల్లాలలోను గృహపరిశ్రమాలయములను స్థాపించుట అవసరము అని అధ్యక్షులవారు తీర్మానముపయి ఉపన్యసించుచు చెప్పిరి

తీర్మానమేకగ్రీవముగ నామోదింపబడెను

గ్రామ పునర్నిర్మాణము

అంతట రయ్యతుపత్రికాధిపతులగు శ్రీయుత నరసింగరావుగారు యీ క్రిందితీర్మానమును ప్రతిపాదించిరి

గ్రామపునర్నిర్మాణమునకై ప్రభుత్వము వారు చేయుచున్న ప్రయత్నములకు కృతజ్ఞతను ప్రకటించుచు గ్రామ సారిశుద్ధ్యము, వైద్యసహాయము, వ్యవసాయమువంటి వ్యాపారవిద్య మొదలగు సర్వవిషయములను బాగుపరచుటకై గ్రామపంచాయితీలను స్థాపించుటకు ప్రభుత్వమువారిని యీమహాసభవారు వేడుకొనుచున్నారు.

దానిపయి ఉత్సాహముతో ఉపన్యసించుచు మనరాష్ట్రమును అమెరికా మొదలగు అభివృద్ధియందున్న దేశములతో పోల్చి భేదమువివరించిరి. అమెరికా మొదలగు అపాశ్చాత్యదేశాల లో గ్రామములవరకు కూడ మోటారు రోడ్లు వ్యాపించినవని యు, రేడియో, టెలిఫోను టెలిగ్రాఫు, తపాలా మొదలగు నవీన నాగరికతాలక్షణములన్ని ఆ గ్రామములలో కూడ వచ్చినవని యు, ఈఅభివృద్ధి అంతయు గ్రామముల వ్యవహారములు పంచాయితీలకు అప్పగింపబడినందువలననే జరిగినదని యు. మనరాష్ట్రములో గ్రామములలోని జనులకు అట్టివిద్యా సమే లేదని యు.— కాబట్టి గ్రామపంచాయితీలు గ్రామజనుల అభివృద్ధిలోను తద్వారా రాష్ట్రాభివృద్ధిలోను యెంతవరకు చేయునో స్పష్టముగనుక మహాసభవారు తీర్మానమును ఆమోదించవలసినదని యు చెప్పిరి.

కే. నారాయణరావు గారు తీర్మానమును బలపరచిరి. గవ్వా అప్పరెడ్డి గారు బలపరచిన తర్వాత తీర్మానమేకగ్రీవముగ నామోదింపబడె

పురపాలక సంఘములు

అంతట శ్రీయుత రామకోటేశ్వరరావు గారు యీ క్రింది తీర్మానమును ప్రతిపాదించిరి.

మ. ఘ. వ. ప్రభుత్వము వారు రాజధానీనగరమున ప్రజలచే ఎన్నుకొనబడిన సభ్యులుగల పురపాలక సంఘము నేర్పరచినందుకు యీమహాసభవారు ప్రభుత్వమువారికి కృతజ్ఞతా పూర్వకముగ నర్పించుచు, జిల్లాలలోని పురపాలక సంఘములలోను, లోకల్ బోర్డు కమిటీలలోను ఎన్నికల పద్ధతిని ప్రవేశపెట్టుటకై ప్రార్థించుచున్నారు.

తీర్మానమును ఉపన్యసించుచు రామకోటేశ్వరరావుగారు ఇట్లు చెప్పిరి:— పురపాలక సంఘములనేమి లోకల్బోర్డులనేమి బహుళముగా నిర్వచించిరి. తాను వరంగల్లు పురపాలక సంఘములో సభ్యుడననియు అసంగతి యొవరికిని తెలియకయుండెనన్యుననియు, కారణమేమనగా తాను ప్రజలచే యెన్నుకొనబడి యుండలేదనియు, తనను ప్రభుత్వము వారు నియోజించినారనియు, అనుటతో చెప్పటయెంతయు యేదో ప్రజాసేవను తాను పురపాలక సంఘము ద్వారా చేసియుండెననియు, తానేమి చేసినదియు ప్రజలకు తెలియకయుండెనన్యుననియు, తాను ప్రజలకు జవాబు చెప్పవలసిన బాధ్యతయు తనకులేదనియు,—యిట్టి పరిస్థితులను, అనగా ప్రజలకును పురపాలక సంఘసభ్యులకును గల యీదూరమును తగ్గించి, ఆసభ్యులను ప్రజలకు బాధ్యులనుగ జేయుటయే తీర్మానముయొక్క ముఖ్యోద్దేశ్యమనియు చెప్పెను. పెద్ద పెద్ద నగరములలోని పౌరులచే యెన్నుకొనబడిన ప్రతినిధులు ఒక సంఘమై అప్రతిహతముగా వారి కార్యములను నిర్వహించునపుడు ఆసంఘము నిజమైన ప్రజాప్రతినిధులతో చేర్పడిన పురపాలక సంఘమగును. జిల్లాలలో యీ పాయకు [illegible] వసూలు చేయబడు నదే లోకల్బోర్డు ఈ ద్రవ్యముతో జిల్లాలలో ఆరోగ్యాదికములు [illegible] చేయబడును ప్రస్తుతము వీటి విచారణాధికారులు పీఠాధికారులచే నియోజించబడిన వారై యున్నారు అందువలన యీతీర్మానముకోరునదేమనగా యీ జిల్లాలలోని లోకల్బోర్డులలో కూడా యెన్నికల ద్వారా యేర్పడిన ప్రతినిధులుండునట్లు ప్రభుత్వము వారేర్పాటు చేయవలెను.

క్రమక్రమముగా ఇట్టి ప్రజాపాలన పద్ధతిని మన రాష్ట్రమందు ప్రవేశపెట్టవలెననియు మాకు విప్రభువుగారి యొక్క పరమోద్దేశ్యమనియు, వెంటనే ప్రవేశపెట్టినచో అర్హతలేనివారందరు చేరి నష్టము కలుగజేయుదురేమోయని ప్రభుత్వము వారి భయమనియు, కాబట్టి క్రమక్రమముగా ప్రవేశపెట్టవలెననియే మొదట ప్రధాన నగరమగు హైదరాబాదులో బల్దియాలో యెన్నికల పద్ధతిని కానించినారనియు, ఆ పద్ధతిని జిల్లాలలో కూడా ప్రవేశపెట్టుటకు తీర్మానము కోరుచున్నదనియు చెప్పిరి. ఇంక యిటువంటి యెన్నికల పద్ధతి కావలెను! పురపాలక సంఘములలో సభ్యులెంతమంది యుండవలెను, అందులో అధికారులెంతమంది యుండవలెను. ఇవి మొదలగు విషయములపై యిదివరకే న్యాయవాదులు నివేదిక నంపిరనియు, ప్రభుత్వమువారు దానిని యీ తీర్మానముతో విచారించి యెట్టి పని అధిక సంఖ్యాకులు ప్రజలచే యెన్నుకొనబడినవారు సభ్యులుగనుండు నట్టి పురపాలక సంఘములలోను, లోకల్బోర్డులలోను ప్రవేశపెట్టవలెననియు చెప్పి రామకోటేశ్వరరావుగారు తమ యుపన్యాసమును ముగించిరి

శ్రీయుత కొండా వెంకటరంగారెడ్డిగారు ఉర్దూలోను మాయినేపల్లి వెంకట్రామారావుగారు తెలుగులోను తీర్మానమును బలపరిచిరి వెంకట్రామారావుగారు ఉపన్యసించుచు మనపుస్తకములను విచారించుకొనుటకు మనము పంపిన ప్రతినిధులులేని పురపాలక సంఘములు, లోకల్బోర్డులు మనకేమి మేలుచేయగలవు! అని చెప్పిరి.

తీర్మానము బహుజనాభిప్రాయముచే ఆమోదింపబడెను.

మగ్గం పన్ను

అంతట శ్రీయుత మందుముల రామచంద్రరావుగారీ క్రిందితీర్మానమును ప్రతిపాదించిరి.—

జాగీర్దు గ్రామములలో కొన్ని చోట్ల ఇప్పటికిని మహాతరిఫాపన్ను పద్మశాలీయుల నుండి వసూలగుచున్నందున ఈ మహాసభవారు తమవిచారమును తెల్పుచు మన ప్రభుత్వము వారి యథార్థపద్ధతి ననుసరించి, జాగీర్దారులను ఈపన్నును అపవేసి [illegible] బాధపడుచున్న నేతపనివారియెడ న్యాయమును ప్రసాదించుటకై యీమహాసభవారు రాష్ట్రములోని జాగీర్దారులను ప్రార్థించుచున్నారు.

శ్రీయుత పాపయ్యగారు బలపరచినపిమ్మట తీర్మానము బహుజనాభిప్రాయముతో నామోదింపబడెను,

దేవాలయముల పాలనావిధానము

తర్వాత శ్రీయుత లక్ష్మీకాంతరావుగారు యీక్రింది తీర్మానమును ప్రతిపాదించిరి

రాష్ట్రములోని పెద్ద దేవాలయముల పాలనమునకై ప్రజల కమిటీల నేర్పరచుచున్న ప్రభుత్వపద్ధతిని మహాసభవారు ప్రశంసించుచు, నీపద్ధతిని వ్యాపింపజేయ ప్రార్థించుచున్నారు.

శ్రీయుత శేషాద్రిరావుగారు బలపరచిరి. వారుపన్యసించుచు యీ రాష్ట్రమందలి అనేక దేవాలయముల అగ్రహారాలు మాన్యములు యివ్వబడియున్నవనియు వీటిమూలమున వచ్చెడి ఆదాయమును మూడుగ భాగించి ఒక భాగమును దేవాలయపరిస్థితులను ఆనగాయాత్రికులకు సౌకర్యములు మొదలగువాటిని బాగుచేయుటకును, ఒక భాగము దేవునికి జరుగు ఉత్సవాదికముల కై యిట్లు [illegible] యుపయోగింపవలెనని సంస్కర్తలగువారి [illegible] దనియు, కొన్నియెడల దేవాదాయమంతయు అర్చకులయొక్కయు, దేవాలయనిర్వాహకులయొక్కయు భోగముల కైఖర్చు

అగుచున్నదనియు కాబట్టి సర్కారువారి జోక్యము అవసరమనియు చెప్పిరి.

మాయినేపల్లి రామనరసింహారావుగారు తెలుగులోను వెంకటచలం గుప్తగారు ఉర్దూలోను తీర్మానమును బలపరచుచు నుపన్యసించిన పిమ్మట అధికబహుజనాభిప్రాయముచే నామోదింపబడెను

తర్వాత సభచాలించబడెను

ఖమ్మం, ౧౧-౨-౧౯౩౬

(రెండవ రోజు)

ఉదయమహాసభ నేటుప్రకారము ౯-గంటలకు ప్రారంభమయ్యెను, హైదరాబాదు నగరములోని సుల్తాను బజారు బాలికా పాఠశాలలో విద్యార్థినులగు ముగ్గురు బాలికలు ప్రార్థన గావించిరి. తర్వాత గంగులాయి రెడ్డిగారు సభను సంబోధించి ప్రబోధించుకొన్ని పద్యములను చదివిరి, దీనితర్వాత అధ్యక్షులు యింకను పద్యములను చదువవలసినదని యాపద్యములను చదువవలసినదని చెప్పిరి. మరియుగ్గురు పద్యములను చదివిరి

ఆంధ్రమాతలు

తర్వాత యొకమహిళ, ఆంధ్రమాతల, ప్రచారమును గురించి యుపన్యాసవేదిక పై నెక్కిరి ఆ ఆంధ్రమాతలచే అందుబాటు వ్యాధులు పోవుననియు, ఖమ్మములో యీఅంటువ్యాధులు విశేషముగానున్నవని [illegible] విశేషముగా నాగరికతను సంతోషముతో అచటికివచ్చితిననియు, కొందరేమి ఆ మాతలు వచ్చి నంత్వయము లేదా హైదరాబాదు నగరములో సుల్తానుబజారులో ఆంధ్రమహిళలు [illegible] చెప్పిరి. యీ ఫౌను [illegible] వేదిక [illegible] యధికారులతో [illegible] విల్లా [illegible] చుచుండెను. సభయంతయు యట్టి పాసములతో [illegible] సభలో నుండెను మొదట యీ మాతలు నిజముగా యేవో సుఖవ్యాధులను పోగొట్టుదురని తలచిరి. దానికి తగినట్లు [illegible] కొందరు [illegible] మాతలను చుచుచుండెను. ఇదంతయు చూచి నిజముగా మాతలేనను కొంటిమి. ఖమ్మంలో యీరోగాలు యెక్కువ [illegible] మాటలతో [illegible] వాస్తవము తెలిసి మందు [illegible] ఆశ్చర్యపడిరి.

ప్రజాహితసంస్థల లెక్కల ప్రకటనము

తర్వాత అధ్యక్షపీఠమునుండి యీక్రిందితీర్మానము ప్రతిపాదింపబడెను.

ప్రజాహితసంస్థల నిర్వహించువ్యక్తులును, సంఘములును, వారివారి యాయ వ్యయముల లెక్కలను ప్రకటించుట ఆరోగ్యమునకు ప్రజాహితజీవనమునకు బలపరచుటకు అత్యవసరమని యీమహాసభవారు ప్రజాసంస్థల కార్యనిర్వాహకులను హెచ్చరించుచున్నారు (అధ్యక్షపీఠమునుండి)

శ్రీయుత రామకోటేశ్వరరావుగారు దానిని బలపరచుచు నుపన్యసించిరి, ప్రజలవద్దనుండి ద్రవ్యమును ఒకచోట చేర్చి ప్రజోపయోగమునకు తలచబడు ఏపని నైనను చేయుటకు వ్యయము చేయుచున్నచో ఆపనియందు పనిచేయువారు కలిసి యేర్పడిన సంఘము ఒక ప్రజాహితసంస్థయగునని యుపన్యాసకులు చెప్పిరి. తామిచ్చిన ద్రవ్యము మంచి కార్యములకు తీసికొనబడెను, గదా! అది బాగుగా వినియోగింపబడుచున్నదా లేదాయని కనుగొనుట ద్రవ్యదాతలకందరికి ముఖ్యము, విధి. ఎప్పటికప్పుడు లెక్కలను గమనించవలెను [illegible] సంఘములకు కొందరు వ్యక్తులనుండి ద్రవ్యమును దుర్వ్యయము చేయుటకు సందర్భమగును. ఇట్టిదుర్వ్యయము చేయబడుచున్నది కొంతకాలము దాగును! యెప్పుడో బయటపడును, అది తెలిసినతర్వాత ప్రజలకు ఆసంస్థమీద నమ్మకము పోవుటయేగాక యింకొక ప్రజాహితసంస్థకును ద్రవ్యమిచ్చుటకు కొందరు [illegible] మే ప్రజలను బాధించుచుండును. ఇట్లు ఆ [illegible] ప్రజాహితసంస్థలోని వారందరును నమ్మకముగా న్యాయముగా పనిచేయుచుండినను మొదట చెడినసంఘముచే ప్రజాదృష్టిలో బద్నాం చేయబడినవారగుదురు. కాబట్టి ప్రజాహితసంస్థలు తమ ఆదాయవ్యయముల లెక్కలను ప్రకటించి ప్రజల విశ్వాసమును నిల్పుకొనుట ప్రజాహితజీవనమును బలపరచుటకు అత్యవసరమని తెలిపినది. ఈ ప్రస్తుతతీర్మానమును ప్రత్యేకముగ యీ ఆంధ్రమహాసభవారు చేయుటెందులకు? ఎందుకనగా యీ ఆంధ్రమహాసభ [illegible] విజ్ఞానాభివృద్ధులకు [illegible] బంధించినది కాబట్టి యింతమంది ఆంధ్రులలో ద్రవ్యము వసూలుచేసి పనిచేయు ప్రజాహితసంస్థలు, వ్యక్తులు సరిగా ప్రవర్తించునట్లు చూచుట యీ మహాసభవారి కర్తవ్యము కాబట్టి యీతీర్మానము శీఘ్రముగ నామోదింతురు గాక యని రామకోటేశ్వరరావుగారు తమయుపన్యాసము ముగించిరి.

తీర్మానము శీఘ్రముగ నామోదింపబడెను.

ఆయుర్వేద వైద్యము

అటుపిమ్మట శ్రీమాన్ రామానుజస్వామిగారు యీక్రిందితీర్మానము నుపపాదించిరి.

ద్వితీయమహాసభవారి ౧౦వ తీర్మానము ననుసరించి హైదరాబాదునగరముని ఆయుర్వేద వైద్యప్రముఖులు నిజామాయుర్వేద వైద్యసంఘము యాజమాన్యమున వైద్యశాలను, పాఠశాలను; రసాయనశాలను Inpatient Ward స్థాపించినందుకు మహాసభవారు వారిని అభినందించుచు దానికి తగువిధము ససహాయము చేయవలయునని ప్రభుత్వము వారిని కోరుచున్నారు.

తీర్మానముపై నుపన్యసించుచువారు [illegible] గను పోగొట్టుట [illegible] [illegible] జాతియవైద్యము [illegible] వారికే [illegible] వైద్యుల్లు ప్రా [illegible] [illegible] దనియు, [illegible] [illegible] ఉద్ధరింపజాలవని తెలచినవారేయు [illegible] వైద్యసంఘము [illegible] సంఘము హైదరాబాదులో యేర్పరచబడినదనియు యీసంఘముయాజమాన్యమున వైద్యశాలయొకటియు, ఆయుర్వేద కోర్సుకు మొదలగు పరీక్షలకు విద్యార్థులను తయారుచేయుటకై పాఠశాలయొకటియు వస్తుగుణతత్వపరిశోధనకై రసాయనశాల యొకటియు నిర్వహింపబడుచున్నవనియు శిల్పాంధోవ్యవమునిమిత్తమై శ్రీయుతరాజాగారు జగిర్దారు యిచ్చిరి [illegible] సంస్థకు ప్రభుత్వమువారును ప్రజలును విశేషముగా సహాయము చేయవలెననియు చెప్పిరి.

తీర్మానమును శ్రీయుత వెంకటనారాయణరావుగారు బలపరచిరి నరసింహారావుగారు ఉపన్యాసమివ్వక ఆమోదించవలసినదని మాత్రము కోరిరి.

తీర్మానమా మోదింపబడెను

మద్యపాన నిరసనము

తర్వాత శ్రీయుత [illegible] రావుగారు యీక్రిందితీర్మానమును ప్రతిపాదించిరి.

తెలంగాణా జిల్లాను సర్వవిధముల పీల్చి పిప్పిచేయుచున్న మద్యపానవ్యసనమును మహాసభవారు గర్హించుచు ఆదుర్వ్యసనము నిర్మూలము చేయుటకు దేశీయులకు ముఖ్యముగా విద్యాధికవర్గమును వేడుకొనుచున్నారు!

